నిరక్షరాస్యత నుంచి

అక్షరవనంలోకి..

- సమైక్య పాలనలో ఉన్నత విద్య అందని ద్రాక్ష..
- ప్రత్యేక రాష్ట్రంలో అందరికీ అందుబాటులోకి..
- ఎమ్మెల్యే బీరం కృషితో విద్యావనంగా కొల్లాపూర్
- పీజీతోపాటు పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు
- విద్యార్థులు, మేధావుల నుంచి హర్షం

కొల్లాపూర్‌కు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యార్థులు

కొల్లాపూర్ రూరల్, అక్టోబరు 28: సమైక్య పాలనలో కొల్లాపూర్ ప్రాంతం విద్యాపరంగా పూర్తిగా వెనుకబడింది. ఈ ప్రాంతం వారు ఉన్నత చదువులు చదవాలంటే చిమ్మచీకటి జిల్లాలోని వనపర్తి, నాగర్‌కర్నూల్, జడ్చర్ల, కల్వకుర్తి, మహబూబ్‌నగర్ లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో చాలా మంది పేదలకు విద్య అందని ద్రాక్షగా ఉం డేది. దీంతో ఈ ప్రాంత విద్యార్థులు కేవలం పదో తరగతి, ఇంటర్ వరకు చదివి ఆగిపోయే పరిస్థితి. తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ విద్యారంగానికి పెద్దపీట వేడయంతోపాటు స్థానిక ఎమ్మెల్యే బీరం ప్రత్యేక దృష్టి సారించడంతో ఈ ప్రాంత వాసులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తున్నది. ముఖ్యంగా ప్రభుత్వ విద్యావ్యవస్థ బలపేతం కోసం కరోనా కష్ట కాలంలో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా ఉండేందుకు ఎమ్మెల్యే వినూత్నంగా తన సొంత డబ్బులు రూ. 10లక్షలు వెచ్చించి మండలంలోని చింతలపల్లి ప్రభుత్వ పాఠశాలను నిపుణులైన కళాకారులతో రైలు బం డిగా మార్చారు. మండలంలోని మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఇదే తరహాలో ప్రభుత్వ పాఠశాలను మా ర్చడంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందుతున్నది. చింతలపల్లి ప్రభుత్వ పాఠశాల కొల్లాపూర్ నియోజకవర్గం ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాలల్లోని పాఠశాలలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



పెద్దకొత్తపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బీరం (ఫైల్)

అందుబాటులో ఉన్నత విద్య..

గురుకుల విద్య కోసం మున్ననూర్, జేపీనగర్, చిన్నాల, నాగర్‌కర్నూల్, బీచుపల్లి, కొత్తకోటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగోటం, కొల్లాపూర్‌లో గురుకుల విద్యా సంస్థలను, బీసీ రెసిడెన్షియల్ కళాశాలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఏర్పాటు చేయించడంతో గురుకుల విద్య కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. అదేవిధంగా ఉన్నత విద్య సైతం నల్లమల చివరి ప్రాంతంలోని విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది. కొల్లాపూర్ ప్రాంతంలో పీజీ కళాశాల ఏర్పాటు తోపాటు పెండ్ల కావడంతో కొల్లాపూర్ కీర్తీ ప్రతిష్ట చరిత్రలో నిలవనున్నది. కొల్లాపూర్ సహజవనరులకు పుట్టినిల్లు అని చెప్పవచ్చు. ఇక్కడ డిప్లొమా పాలిటెక్నిక్ ఏ ర్పాటుతో కొల్లాపూర్ రాష్ట్ర, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడంతోపాటు కొల్లాపూర్ ప్రపంచ పటంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడనున్నది. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ లక్ష్యం నేరవేరేందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కొల్లాపూర్ ప్రాంతాన్ని విద్యావనంగా మార్చుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, మేధావులు అతితక్కువ కాలంలోనే విద్యాభివృద్ధికిఎ మ్మెల్యే బీరం చేస్తున్న కృషి ని హర్షించడంతోపాటు ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు.

సాంకేతిక విద్య కేంద్రంగా..

చదువుల కోసం వలసలు వెళ్లే పరిస్థితి నుంచి కొల్లాపూర్‌లో ఉపాధి లభించే చదువులు కావాలంటే కొల్లాపూర్ కు వలసలు రావాల్సిన తప్ప ని పరిస్థితిని ఎమ్మెల్యే కల్పించారు. కొల్లాపూర్ లో మొదటగా ఉద్యానవన పాలిటెక్నిక్ కళాశాలను సాధించారు. అం తే కాదు ఆడ్మిషన్లు ప్రారంభమైన తర్వాత గత నెల 16వ తేదీన సీఎం కేసీఆర్ కొల్లాపూర్‌కు వ చ్చిన సందర్భంలో డిప్లొ మా పాలిటెక్నిక్ కళాశాలను సాధించి కొల్లాపూర్‌లో సాంకేతిక, ఉపాధి అవకాశాలు పు ష్కలంగా దొరికే విద్యా వ్యవస్థకు కేంద్రంగా మార్చారు. కొల్లాపూర్ మామిడి పండ్లకు బ్రాండ్ అంబాసిటర్ కొల్లాపూర్‌లో 85వేల ఎకరాల్లో మామిడి పంటలు సాగవుతాయి. ఇక్కడ ఉద్యానవన కళాశాల ఏర్పాటుతో నూతన పం ట విధానం కొ త్త పంటల సృష్టికి కొల్లాపూర్ వేది క మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి బీసీ నేతగా పేరుపొందిన ఎర్రశేఖర్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం ఎర్ర జెండా చూపింది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీద ఆశతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఆయనకు టికెట్ ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆయన మహబూబ్‌నగర్ నియోజకవర్గం పరిధిలో సొంత ఇల్లు కట్టుకొని పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈసారి టికెట్ తనకే ఖాయమని ప్రకటించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సమావేశాలు నిర్వహించారు. పార్టీశ్రేణులకు దిశానిర్దేశం కూడా చేశారు. మండలాల్లోని అన్ని గ్రామాల్లో తిరిగి క్యాడర్‌ను సమీకరించారు. సర్వేలో కూడా ఎర్రశేఖర్‌కే అనుకూలంగా ఉన్నదని ఆ పార్టీ నేతలే స్వయంగా ప్రకటించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర కూడా ప్రతిష్టాత్మక తీసుకొని విజయవంతం చేసి, నా రాయణ పేట నియోజక వర్గంలో చాలామంది నేతలు టికెట్ కోసం ఆశించి రాక పోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అన్ని నియోజక వర్గాల్లో టికెట్ రాని ఆశావహులు భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తామని ప్రకటించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కూడా బీసీ మైనారిటీకి చెందిన నేతలు టికెట్ కోసం ఆశించారు. అయితే ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ కేటాయిం చడంతో వారంతా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారు. మరికొన్ని చోట్ల తమ నాయకు లకే టికెట్ వస్తుందని ధీమాతో ఉన్న కార్యకర్తలకు కాంగ్రెస్ అధిష్ఠాన రూల్ ఇచ్చింది. తొలి జాబితాలో ప్రకటించిన 8 నియోజక వర్గాల్లో ఇంకా అసమ్మతి చల్లారక ముందే రెండో జాబితా ప్రకటిం చి మరింత అసమ్మతికి ఆజ్యం పోసినట్లయింది.

శేఖర్‌కు ఎర్ర జెండా

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి బీసీ నేతగా పేరుపొందిన ఎర్రశేఖర్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం ఎర్ర జెండా చూపింది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీద ఆశతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఆయనకు టికెట్ ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆయన మహబూబ్‌నగర్ నియోజకవర్గం పరిధిలో సొంత ఇల్లు కట్టుకొని పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈసారి టికెట్ తనకే ఖాయమని ప్రకటించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సమావేశాలు నిర్వహించారు. పార్టీశ్రేణులకు దిశానిర్దేశం కూడా చేశారు. మండలాల్లోని అన్ని గ్రామాల్లో తిరిగి క్యాడర్‌ను సమీకరించారు. సర్వేలో కూడా ఎర్రశేఖర్‌కే అనుకూలంగా ఉన్నదని ఆ పార్టీ నేతలే స్వయంగా ప్రకటించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర కూడా ప్రతిష్టాత్మక తీసుకొని విజయవంతం చేశారు. మల్లు భట్టివిక్రమార్క పాదయాత్రలో కూడా ఎర్రశేఖర్ పాల్గొని జడ్చర్లలో సభలు నిర్వ హించా రు. ఇంత చేసినా పార్టీ అధిష్ఠానం టికెట్ నిరాకరించడంతో ఖంగు తిన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సత్తా చూపిస్తానని ఎర్రశేఖర్ హెచ్చరించారు. సర్వేలలో ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉంటే వారికే కేటాయించాలి, కానీ ఎవరికీ కాకుండా టికెట్టు ఇవ్వొద్దని ఎర్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీతమ్మకు దక్కని అవకాశం

ఉమ్మడి జిల్లాలో జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా, దేవరకద్ర ఎమ్మెల్యేగా పనిచేసిన సీతక్కకు రేవంత్‌రెడ్డి షాక్‌ఇచ్చారు. ఇటీవలే ఆమె భర్త, టీడీపీ మాజీ నేత కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే.. ఈ సమయంలో పరామర్శకు వెళ్లినప్పుడు స్వయంగా రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలోకి సీతమ్మను ఆహ్వానించారు. అన్నీ సర్దుకుని సీతమ్మ ఆశతో హస్తం పార్టీలో చేరారు. ఆ సమయంలో ఆమె మద్దతుదారులతో సుదీర్ఘంగా సమావేశమై చివరకు కాంగ్రెస్ నుంచి టికెట్ ఇస్తే పోటీ చేస్తానని ప్రకటించారు. దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల నుంచి టికెట్ కావాలని ఆశించారు. కానీ చివరకు రెండో జాబితాలో చోటు దక్కకపోవ డంతో సీతమ్మ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆమె నిన్నటి నుంచి కార్యకర్తలకు అందుబాటులో లేకుండాపోయింది. క్యాడర్ అంతా అయోమయంలో పడింది.

వనపర్తిలో మెగా షాక్

వనపర్తి నియోజకవర్గంలో పెద్దమందడి ఎంపీపీ తూడు మేఘారెడ్డికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మంత్రి నిరంజన్‌రెడ్డితో విభేదించి ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినప్పటి నుంచి తనకే టికెట్ వస్తుందని హల్‌చల్ చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి చెన్నారెడ్డి మూడు దశాబ్దాలుగా వనపర్తి నియోజకవర్గంలో పార్టీకి సేవ చేస్తున్నారు. అయినప్పటికీ తనకే టికెట్ వస్తుందని మేఘారెడ్డి ప్రచారం చేసినా చివరకు అధిష్ఠానం చిన్నన్నకే టికెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నది. దీంతో మేఘారెడ్డి విస్తుపో యా రు. టికెట్ కోసం ఇ వరి వరకు ఢిల్లీ లో అధిష్ఠాన వద్ద పడిగా పులు కాసిన.. ఇస్తున్నా మని చెబు తూనే చిన్నారెడ్డి పేరును ప్రకటించిం ది. దీంతో ఆయన ఢిల్లీ నుంచి తీవ్ర నిరాశతో తిరిగొచ్చారు. వన పర్తిలో కార్యకర్తలు, ఆయన అనుచరులు మూకు మ్మడిగా చిన్నారెడ్డికిచ్చిన టికెట్లు వెనక్కి తీసుకోవాలని, లేకపోతే తమ సత్తా చూపిస్తామని అల్టిమేటం జారీ చేశారు. కాంగ్రెస్‌లో వెళ్లి టికెట్ తీసుకుని వచ్చి గెలిచి చూపిస్తానని బీరాలు పలికిన మేఘారెడ్డి ఆశలపై కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లింది. దీంతో ఆయన అనుచరులు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చేసిన హల్‌చల్ ఉత్తుత్తదే అంటూ నవ్వుకోవడం జనం వంతైంది.

మిగతా నియోజకవర్గాల్లోనూ అదే పరిస్థితి

మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్టు అరడజన్ మంది ఆశించి దరఖాస్తు చేసుకున్నారు. వీరందరినీ షాకిం గురిచేస్తూ బీజేపీ నుంచి వచ్చిన మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికే అధిష్ఠానం టికెట్ కేటాయించింది.. దీంతో ఒకప్పుడు కొత్వాల్, సంజీవ్ ముదిరాజ్, వెంకటేశ్ తీవ్ర నిరాశకు గురయ్యారు. దేవరకద్రలో కూడా సేమ్ సీన్ రిపీట్ అయింది. ఇక్కడ బీసీ నేతను కాదని ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డికే టికెట్ ఇవ్వడంతో టీపీసీసీ కార్యదర్శి ప్రదీప్‌గౌడ్ అసమ్మతి గళం వినిపిస్తున్నారు. ఇదే కాన్ఫిడెన్షియల్‌లో టికెట్ ఆశించిన కొండ ప్రకాంత్‌రెడ్డికి అధిష్ఠానం మొండిచేయి చూపింది. ఇక్కడ అభ్యర్థిని మార్చాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. మక్తల్ టికెట్ ఆశించిన ప్రశాంత్ కుమార్‌రెడ్డి, నాగరాజుగౌడ్‌ను కాదని వాకిటి శ్రీహరికి టికెట్ ఇచ్చింది. బీఆర్ఎస్ ఢీకొనే సత్తా శ్రీహరికి లేదని పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు. ఇప్పటికే కొలి విడతలో కేటాయించిన నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, గద్వాల నియోజకవర్గంలో టికెట్ల పంచాయితీలో అసమ్మతి చల్లారక ముందే రెండో విడత జాబితా కాంగ్రెస్ ఆశావహులను నిరాశపరిచింది. ఎన్నికల దగ్గర పడు తుండడంతో భవి ష్యత్ కార్యాచరణ, ప్రణాళిక సిద్ధం చేసుకునేందుకు అభ్యర్థులు అడుగులు వేస్తున్నారు పార్టీ మారదమా..? లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేయడమా చేసి కాంగ్రెస్ అధిష్ఠా నానికి బుద్ధి చెప్పాలని చూస్తున్నారని తెలిసింది. అభ్యర్థి త్వాలను అధిష్ఠానం మరోసారి ఆలో చించాలని అల్టిమేటం జారీ చేశారు. కాదని మొండిగా వ్యవహరిస్తే తాము ఎట్టి పరిస్థితుల్లోనూ టికెట్టు కేటాయిం చిన వారికి మద్దతునిచ్చే ప్రశ్నే లేదని నాయకులు తేల్చి చెప్పారు.

- రెండో విడుత టికెట్ల జాబితాతో ఆశావహుల నిరాశ
- సర్వేల్లో గెలుస్తారన్న వారి పేర్లు గల్లంతు
- ఎర్రశేఖర్, సీతమ్మ, ప్రదీప్‌గౌడ్, మేఘారెడ్డికి షాక్
- టికెట్లు కేటాయించకపోవడంతో తీవ్ర లసహనం
- అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అల్టిమేటం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరికలు
- చిన్నారెడ్డికి మద్దతిచ్చేది లేదన్న మేఘారెడ్డి వర్గం
- అయోమయంలో హస్తం పార్టీ శ్రేణులు
- రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు

కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

మొండిచేయి

కొత్తకొత్తగా..

- వనపర్తిలో 10 వేల మంది ఓటర్లు
- ఓటు హక్కుపై యువత నజర్
- వచ్చే ఎన్నికల్లో ఓటేసేందుకు ఆసక్తి
- బీఆర్ఎస్‌కే మద్దతుగా నిలుస్తామని స్పష్టం
- ప్రతి ఇంట్లోనూ సంక్షేమ పథకాల పంట
- గులాబీ పార్టీకే జై కొడుతున్న జనం

వనపర్తి, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల జగరబోతున్న తరుణంలో యు వత ఓటు హక్కుపై దృష్టి నిలిపింది. కేంద్ర ఎన్నికల కమిషన్ సూచన మేరకు 18 ఏళ్ల నిండిన యువత కొత్తగా ఓటు నమోదును చేసుకున్నది. అయితే ఈ నెల 30 వరకు అర్హత ఉండి లిస్టులో పేర్లు లేని వారిని నమో దు చేసుకోవాలని ఇంకా ఓటు నమోదుకు ఎన్నికల కమిషన్ అవ కాశం కల్పించింది. దీనికి సంబంధించిన వెబ్‌సైట్ సహకరించినంతగా చాలా మంది బాధ్యులుగా పడుతున్నారు. ఇ ప్పటికే ఎన్నికల సంఘం ప్రకటించిన కొత్త ఓటరు లిస్టు ఆధారంగా వనపర్తి నియోజకవర్గంలో దాదాపు కొత్తగా 10, 411 మంది యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇలా కొత్తగా ఓటు హక్కు పొందడం ప్రాముఖ్యతగా కనిపిస్తుంది. కాగా ఇటీవల దరఖాస్తు చేసుకున్న పలువురు కొత్త యువ ఓటర్లను 'నమస్తే తెలంగాణ' పలుకరించింది. తెలంగాణలో బాగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే తమ ఓటు అంటూ పలువురు యువ ఓటర్లు అభిప్రాయాలు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఏర్పాట్లను సంబంధించిన పనులను ఎన్నికల సంఘం చకచకా చేపట్టింది. అధికారులు, సిబ్బంది ఏర్పా ట్లు, ఈవీఎంలు, భద్రతా చర్య లు, ఓటర్ల జాబితా ప్రచురణలు, కొత్త ఓటర్ల నమో దు ఇతర ప్రక్రియలను పూర్తి స్థాయిలో సిద్ధం చేసి దిశగా ఎన్నికల కమిషన్ వేగం గా చర్యలు తీసుకుంటున్నది. అయితే వనపర్తి నియోజకవర్గంలో యువతీ, యువకులు కొత్త గా ఓటు హక్కు కోసం భారీగానే దరఖాస్తులు చేసుకున్నారు. దాదాపు 10, 411 మంది యువత ఓటు హ క్కు పొం దింది. నియోజకవర్గం లో మొత్తం 2,65, 622 మంది ఓటర్లు ఉండగా.. పురుషులు 1,32,971 మంది, మహిళలు 1,32, 644 మంది ఉన్నారు.

కొత్త ఓటర్లు 10 వేల మంది

అసెంబ్లీ ఎన్నికలకు యువ ఓటర్లు ఆసక్తిగానే తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు ఎన్నికల సంఘం ఓటు హ క్కు కోసం అవకాశం కల్పించింది. అసెం బ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్ల చేరికపై ఎన్నికల సంఘం ప్రధాన దృష్టి సారించింది. ఎన్నికలు వచ్చినప్పుడల్లా కొత్త ఓటరు నమోదు ను ఎన్నికల కమిషన్ టార్గెట్ గా తీసుకొని పూ ర్తి చేస్తున్నది. ఈ క్రమంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిసేలా చైతన్య కల్పిస్తుండడంతో యువతీ, యువకులు కొత్త ఓటర్లుగా మారారు.

పని చేసే ప్రభుత్వానికే మద్దతు

పనిచేసే ప్రభుత్వానికే తమ తొలి ఓటు ను వినియోగించుకుంటామని కొత్తగా నమో దు చేసుకున్న ఓటర్లు చెబు తున్నా రు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్, అదే ఉద్యమ స్ఫూర్తి తో గడచిన తొమ్మిదేళ్ల పాలనలో ప్రతి ఇం టికీ సంక్షేమ పథకాలు అందించిందని తెలిపారు. సీఎం కేసీఆర్ సక్సెస్‌ఫుల్ పాలన అందించారని, ఆ న్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. గతంలో రాజకీయపార్టీలు కేవలం హామీలను పరిమితమయ్యేవని, కానీ సీఎం కేసీఆర్ చేసి మా పించారని చెప్పారు. ప్రతి కుటుంబం ఏదో రూపంలో ప్రభుత్వ నుం చి సాయం పొందిందని వారి మనోగతాన్ని వెల్లడించారు.

ప్రతి ఇంటికీ పథకాలు

సంక్షేమ పథకాలు అందని ఇళ్లంటూ లేదు.ఆసరా పింఛన్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బీసీ బంధు, 24 గంటల నిరంతర కరెంట్, కొత్త జీపీల ఏర్పాటు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, సబ్సిడీ గొర్రెలు, ఉచిత చేప పిల్లల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార ఠం, సన్న బియ్యం భోజనం, గురుకులాల విద్యాభోధన, పసుబలు, పోడు భూములకు పట్టాల పంపిణీ ఇలా.. చెప్పుకుంటూపోతే ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశారని అందరూ ప్రశంసిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణ అర్థమవుతున్నది.

విస్తరిస్తున్న 'ఆరుతడి' సాగు

- పత్తి, వరితోపాటు వాణిజ్య పంటలు
- ఆహార పంటలపై పెరిగిన ఆసక్తి
- ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు
- నీటి పొదుపులో భాగస్వాములవుతున్న కర్షకులు

చింతరేవులలో సాగవుతున్న బెండకాయ తోట

ధరూర్, అక్టోబర్ 28 : వ్యవ సాయ రంగాన్ని అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా తెలంగాణ సర్కారు సాగునీటి సరఫరాకు ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు సాగుతున్నది. ఈక్రమంలో ప్రా జెక్ట్‌ల నిర్మాణంతోపాటు చెరువులను పునరుద్ధరించి, కుంటల్లోని కంప చెట్లను తొలగింపజేసింది. ప్యాకేజీ కెనాల్స్, పిల్ల కాల్వలను విస్తరిం చి ప్రతి గుంటకూ సాగునీరు సరఫరా చేసేలా ఏర్పాట్లు చేసింది. 24 గంటల ఉచిత కరెంట్ సాగును సంబురంగా చేసేందుకు తోడ్పాటునిచ్చింది. సాగునీరు సమృద్ధిగా లభించడంతో రైతులు వరి సాగుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. పత్తి తర్వాత వరి పంటను మాత్రమే సాగు చేయడం ప్రారంభించారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం ఆరుతడి పంటల సాగుపై రైతులకు ఆసక్తి కలిగించడానికి అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఫలితంగా నేడు అన్నదాతలు ఆరుతడి వైపు ఆసక్తి చూపుతున్నారు. ఆముదం, మిరప, అలసందలు వంటి వాణిజ్య పంటలతోపాటు వేరుశనగ, బెండకాయ, కందుల, బీరకాయ, చిక్కుడు వంటి ఆరుతడి, ఆహార పంటలు కూడా సాగుచేస్తూ నీటి పొదుపులో భాగస్వాములవుతున్నారు. అలాగే ప్రస్తుతం ఆముదం, మిర్చి, అలసందలు, వేరుశనగ పంటల ఉత్పత్తుల ధరలు కూడా మార్కెట్లో పెరుగుతుండడంతో రైతులు ఈ పంటల సాగుకు ఆసక్తి చూపుతున్నా రు. ఆముదం క్వింటాకు రూ.7 వేలు, మిర్చి రూ.30వేల నుంచి గరిష్ఠంగా డ్రోన్ల శివారులో సాగవుతున్న ఆముదం పంట

మన్నాపురంలో సాగు చేస్తున్న మిర్చి పంట

50 వేల వరకు పలుకుతుంది. ఆరి తక్కువ పెట్టుబడితో సాగు చేసే అలసందలు క్వింటాకు రూ.6 వేల నుం చి రూ.8వేల వరకు పలుకుతున్నాయి. ఆము దం సాగుతో ఎకరాకు రూ.70వేల వర కు ఆదాయం, మిరపపై రూ.లక్షన్నర వరకు, అలసంద లపై రూ.40 వేల వరకు లాభం వస్తుండడంతో అన్నదాత ఆరుతడి వై పు ఆసక్తి కనబడుతున్నారు. అలాగే ఆ హార పంటలైన బెండకాయ, బీరకాయ, చిక్కుడు వంటి కూరగాయల రేట్లు రూ.50నుంచి రూ.60 వరకు పలుకుతున్నాయి. కందులు క్వింటాకు రూ.12వేలపైనే పలుకుతున్నాయి.ఇటువంటి మంచి మార్కెటు పరిస్థితులు ఆరుతడి పంటలపై రైతుల ఆసక్తి చూపేలా చేస్తున్నాయి.

ఇజ్జంపల్లి శివారులో రైతు సాగు చేస్తున్న కంది పంట

నా మొదటి ఓటు మంత్రి నిరంజన్‌రెడ్డికే..

నాకు ఊహ తెలిసిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండే. మా కుటుంబ సభ్యులు చెప్పేవారు తెలంగాణ రాకముందు బతుకులు బాగలేకుండే.. సీఎం కేసీఆర్ వచ్చినాక బతుకులు మంచిగా అయినాయని చెప్పుండే వారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్ సహకారంతో మా ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. అప్పుడే అనుకున్న రాష్ట్రానికి కేసీఆర్‌సారు ముఖ్యమంత్రిగా ఉండాలి, వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా మంత్రి నిరంజన్‌రెడ్డి ఉండాలనుకున్నా. అందుకే నాకు వచ్చిన మొదటి ఓటు అవకాశం బీఆర్ఎస్‌కే వేస్తాను.

- లోకేశ్, జగిశపల్లి, పెద్దమందడి మండలం

సంక్షేమ ఫలాలు నచ్చాయి



తెలంగాణలో సీఎం కేసీఆర్ సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బాగున్నాయి. ముఖ్యంగా ఆసరా పింఛన్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ తదితర పథకాలు ఎంతో మంచిగా ఉన్నాయి. పథకాలు అందని కుటుంబమేమీ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు తొలిగిపోయాయి. నా మొదటి ఓటును బీఆర్ఎస్ పార్టీకి వేసి మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపులో భాగస్వామినవుతా.

- దివ్య, విద్యార్థిని జగిశపల్లి, పెద్దమందడి మండలం